మీర్‌పేట చౌరస్తాలో బహుజన ఐఖ్య వేదిక ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజీవ్‌గాంధీనగర్ ఫేజ్ 2లోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

మహ్వేరం/ఎల్బీనగర్/మలక్‌పేట ఏప్రిల్5: మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం,ఎల్బీనగర్, మలక్‌పేట నియోజక వర్గం వ్యాప్తంగా శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ అసమానతల గురించి ఎంతో పోరాటం చేశారన్నారు. అలాంటి మహాను భావుల చరిత్రలను తెలుసుకోవలసిన అవసరముందన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని పలువురు కొనియాడారు. బడుగు, బలహీనవర్గాల హక్కుల కోసం చట్టసభల్లో తన వాణిని వినిపించిన మహనీయుడు అని గుర్తుచేశారు.

బాలాపూర్ చౌరస్తాలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు, దళిత గిరిజన సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసురావు మాదిగ, ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుబ్బాక యాదయ్య

పాత మలక్‌పేట డివిజన్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ గ్రేటర్ అడ్‌హాక్ కమిటీ మాజీ సభ్యుడు, జీహెచ్ఎంసీ అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు బాబు సుదర్శన్



సాహెబ్‌నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళలర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న

మాదన్నపేటలో నివాళులర్పిస్తున్న మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్

ఆర్కేపురంలో నివాళులర్పిస్తున్న మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నగేశ్

హయత్‌నగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళుర్పిస్తున్న మలక్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్‌నేత సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి తదితరులు

ఎల్బీనగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్

కందుకూరు మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు

ఎలా ప్రిపేరవుతున్నరు..!

జిల్లా గ్రంథాలయంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, ఏప్రిల్5: బడంగ్‌పేటలోని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శుక్రవారం సందర్శించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షల కోసం ప్రిపేరవుతున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఎలా చదువుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో ఉన్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రోజు ఎంత మంది గ్రంథాలయంలో చదువుకుంటున్నారని తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు.

ఇఫ్తార్ విందులతో సోదరభావం

ఇఫ్తార్ విందులు హిందూ ముస్లిం ల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు . శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పహాడీషరీఫ్‌లో మహమూద్ షర్పీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆమె హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్తీక్‌రెడ్డి, ఫర్జానా నవాజ్, మెహెరాజ్ ఖాన్, మక్దూం పటేల్, దస్తగిరి పాల్గొన్నారు. – పహాడీషరీఫ్, ఏప్రిల్ 5 :

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

ఎల్బీనగర్ , ఏప్రిల్ 5: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సరూర్‌నగర్ సీఐ సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం దిల్‌సుఖ్‌నగర్ మధురానగర్ స్వర్ణకార మార్కెట్ వీధిలో శ్రీ విరాట్ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఎస్ఐ మనోహర్, విరాట్ విశ్వకర్మ సేవా సమితి నాయకులు ఎర్రోజు వేణుగోపాల్‌చారి, రవిచారి, కీర్తిగారి అనంతాచారి, గోవర్ధన్‌చారి, పొద్దూరి నర్సింహచారి, తట్కూ నూరి రవి, నారాయణదాస్, ప్రవీణ్, కిట్టు, చెన్నోజు శ్రీనివాస్, సత్యం, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ సైదిరెడ్డి

ఆకట్టుకుంటున్న హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటుదని నిర్వాహకులు అక్బర్ అలీ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ మరో వారం రోజులపాటు ఉంటుందని తెలిపారు. తమ వద్ద అన్ని రకాల చీరలతో పాటు మంగళగిరి,ఉప్పాడ ,వెంకటగిరి శారీస్,భాగల్‌పూర్ శారీస్,డిజైనర్ శారీస్ ,కాంతా వర్క్ శారీస్,హ్యాండ్‌బ్లాక్ ప్రింటెడ్ శారీస్,లెనిన్ సారీస్ ,బెంగల్ కాటన్ సారీస్,లేడీ ఫ్యాన్సీ టాప్స్, డిజైన్ బ్లౌజ్ లక్నో బెనారస్ శారీస్ ఖాదీ మెటీరియల్ వన్ గ్రామ్ గోల్డ్ జ్యువెలరీ జైపూర్ బెడషీట్స్ కొండపల్లి బొమ్మలు ఇలా మరెన్నో రకరకాల వస్తువులను ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 వరకు ఉంటుందని తెలిపారు

ఇఫ్తార్ విందు

హయత్‌నగర్, ఏప్రిల్ 5 :రంజాన్ పర్వదిన మాసం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, హయత్‌నగర్ డివిజన్ సౌత్ కాలనీల అసోసియేషన్ అధ్యక్షుడు, సత్యనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రొయ్య భాస్కర్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సత్యనారాయణ కాలనీలోని మిర్ హాదీ అలీ ముస్తావలీ మసీదులో ముస్లిం సోదరులకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విం దును ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో కుటుంబ సభ్యులు రొయ్య రేణుక, రొయ్య శంశీరాం, రొయ్య రమ్యశ్రీ, ముస్లిం సోదరులు మజీద్ హుస్సేని, మౌలానా మసూద్ ఖాద్రి, ఇమామ్ మహ్మద్ ఆరీఫ్, ఆఫ్, మొయిజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను పరిష్కరిస్తాం

ఎల్బీనగర్ , ఏప్రిల్ 5: తాగునీటి పైప్ లైన్ పనులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామని జలమండలి అలుకాపురి, కొత్తపేట సెక్షన్ల మేనేజర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మోహన్‌నగర్‌లో 'తాగునీరు కలుషితం ... ఆందోళనలో ప్రజలు ' శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జలమండలి మేనేజర్ స్పందించారు. మోహన్‌నగర్ గ్రామంలో పోలూషన్ వాటర్ సమస్య కాదని, అక్కడ నూతన పైప్ లైన్, పక్కనే పాత పైప్‌లైన్‌లు ఉండటంతో ఆ ప్రాంతంలో జంక్షన్ నిర్మాణం చేసేందుకు పిట్ తవ్వామని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.

మరమ్మతు పనులను పర్యవేక్షిస్తున్న జలమండలి మేనేజర్ రామకృష్ణారెడ్డి

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

ఆర్కేపురం, ఏప్రిల్ 5 : బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, లోక్‌సభ నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీధర్ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి ఆధ్వర్యంలో సరూర్‌నగర్ డివిజన్‌లోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ సన్నాహాక సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు.

రంజాన్ ప్రార్థనల కోసం ఏర్పాట్లు



వివరాలను అడిగి తెలుసుకుంటున్న మలక్‌పేట ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల

సైదాబాద్, ఏప్రిల్ 5 : రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్)ను పురస్కరించుకుని సైదాబాద్ ఉజ్జాలా షా– ఈద్గాలో జరిగే ప్రత్యేక ప్రార్థనల కోసం చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం మలక్‌పేట ఎమ్మెల్యే అబ్దుల్లా బలాల పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలకోసం తరలి వచ్చే మైనార్టీ సోదరులకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ, జలమండలి, విద్యుత్, శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. ఈద్గా వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు, పోలీసులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈద్గా పరిసరాల్లో పరిశుభ్రత, పోలీసుల బందోబస్తు, తాగునీటి వసతి, విద్యుత్, పార్కింగ్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే బలాల ఆదేశించారు.అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ మినా జుద్దీన్, జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, సైదాబాద్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు